
# నంబర్ థర్టీన్!

విజయార్కె



ఆదినారాయణ భయంతో వణికిపోతున్నాడు.

గొంతులోకి దూకిన విస్కీ అతని భయాన్ని పోగొట్టడం లేదు.

బెనర్జీ శవానికి అంత్యక్రియలు జరిపి అందరూ వెళ్లిపోయారు. అందరితోపాటు అతనూ తన గదికి వచ్చాడు.

బెనర్జీ తల్లిదండ్రులను ఓదార్చడం ఎవరి వల్లా కాలేదు. నిన్నటివరకూ హేపీగా, 'డోంట్ కేర్' లైఫ్‌లో ఉండి, అంతలోనే ఏదో ఉపద్రవం ముంచుకొచ్చినట్టు చచ్చిన బెనర్జీ గుర్తొస్తుంటే, దీనికంతటికీ కారణమైన ఇంటి నంబరు పదమూడు గుర్తొస్తోంది.

000

మేడ మీద ఉన్న ఆ గదిలో నుంచి చూస్తే స్పష్టంగా కనిపిస్తోంది ఇంటి నంబరు పదమూడు.

సరిగ్గా ఆ గదికి ఎదురిల్లే ఆ ఇల్లు. చుట్టూ ప్రహరీ గోడ, లోపల మొలిచిన పిచ్చి చెట్లు, చెక్క గేటు, గేటు పక్కనే చెక్కిన 'ఇంటి నంబరు పదమూడు' అన్న అక్షరాలు!

ఆ ఇల్లు చాలా నెలలుగా ఖాళీగానే ఉంటోంది. ఆ ఇంట్లోకి రావడానికి ఎవరూ సాహసించడంలేదు. ఆ ఇంట్లో గృహప్రవేశం జరిగిన రోజే ఓ హత్య జరిగింది. ఆ ఇంటి యజమాని తండ్రిని ఎవరో హత్య చేశారు. ఆ హత్య చేసింది హంతకులు కాదు ... ఓ ఆత్మ అని పుకారు కూడా వినిపించింది.

వారం రోజుల తర్వాత ఇంటి యజమాని భార్య ఆత్మహత్య చేసుకుంది. కొడుకు స్కూటర్ యాక్సిడెంట్‌లో చనిపోయాడు. ఈ సంఘటనలతో పిచ్చెక్కిన ఆ ఇంటి యజమాని ఆ ఇంటిని అలాగే వదిలేశాడు ఫర్నీచర్‌తో సహా.

ఒక్కరిద్దరు సాహసించి ఆ ఇంట్లో అద్దెకు దిగి, నానా అగచాట్లకు గురై పారిపోయారు. మరొకరు ఆత్మహత్య చేసుకున్నారు. కాదు, ఆ ఇంట్లో ఉన్న ఆత్మలే పీక్కుతిన్నాయని కూడా చెప్పుకుంటారు.

పదమూడు సంఖ్య పనికిరాదని ... అందువల్లే ఈ అనర్థాలు జరుగుతున్నాయని ... చాలాచోట్ల పదమూడవ నంబరు గది కానీ, ఇల్లు కానీ, దెయ్యాలకు నెలవని వదిలిపెడతారని ఓ మాంత్రికుడు ఆ ఇంటి యజమానికి చెప్పిన మీదట, ఆ ఇంటి గురించి పట్టించుకోవడమే మానేశాడతను. (చాలా హోటళ్లలో పదమూడవ నంబరు ఉన్న గదిని తీసుకోవడానికి కస్టమర్లు ఇష్టపడరు.)

కానీ ఎవరో ఒక వ్యక్తి ఆ ఇంటి యజమానిని ఒప్పించి, ఎక్కువ అద్దెకు ఆ ఇంట్లో దిగాడట. అతనెలా ఉంటాడో ఆదినారాయణకూ, బెనర్జీకి కూడా తెలియదు.

000

బెనర్జీ, ఆదినారాయణ మంచి ఫ్రెండ్స్. ఆదినారాయణ బాచిలర్. మేడమీద గదిలో అద్దెకుంటున్నాడు. బెనర్జీతో పరిచయం కాగానే, బెనర్జీయే స్వయంగా తనూ ఆ గదిలో ఉండి, రెంట్ షేర్ చేసుకుంటానని చెప్పాడు. ఆఫీసు వదలగానే ఆదినారాయణ, బెనర్జీ ఆ గదిలో పేకాడుతూనో, మందుకొడుతూనో టైమ్‌పాస్ చేస్తారు. ఏ అర్ధరాత్రో పక్క వీధిలో ఉన్న తనింటికి వెళ్తాడు బెనర్జీ.

బెనర్జీ స్వతహాగా ధైర్యస్థుడు. దేన్నీ త్వరగా నమ్మడు.

ఆ రోజు బెనర్జీ, ఆదినారాయణ మేడమీద రెండు కుర్చీలు వేసుకుని మందు కొడుతూ కూర్చున్నారు.

ఆదినారాయణ పదమూడవ నంబరు ఇంటివైపు చూసి, "బెనర్జీ! ఆ ఇంట్లో ఎవరో అద్దెకు దిగారట. మామూలుగా ఆ ఇంటివైపు చూడాలంటేనే భయం, ఇక ఎప్పుడే క్షణం ఆ ఇంట్లో నుంచి ఏ కేక వినిపిస్తుందో?!" అన్నాడు భయంగా.

బెనర్జీ నవ్వి, "అంత నమ్మకమా?" అడిగాడు.

"ఆ ఇంట్లో వాంపయిర్ ఉందని నా అనుమానం!" అన్నాడు ఆదినారాయణ.

"వాంపయిర్ ... యు మీన్ రక్తపిశాచి ...?" అడిగాడు బెనర్జీ.

"అవును!" స్థిరంగా చెప్పాడు.

"ఈ కాలంలో వాంపయిర్స్ ఏమిటి?" నవ్వి, తేలిగ్గా తీసిపారేశాడు బెనర్జీ.

"అంత తేలిగ్గా తీసిపారెయ్యకు! వాంపయిర్స్ ఉన్నాయనడానికి బోల్డు ఆధారాలున్నాయి. సెప్టెంబర్ 21, 1591లో సిలేసియా రాష్ట్రంలోని బ్రెస్లావ్ గ్రామంలో వెయిన్ అనే చర్మకారుడు జీవితమ్మీద విరక్తి పుట్టి కత్తితో గొంతులో పొడుచుకుని చనిపోయాడు. ఆత్మహత్య పరమపాపంగా భావించే ఆ రోజుల్లో అతని భార్య ఈ విషయం బయటకు పొక్కకుండా అతని గొంతు దగ్గర పేరుకున్న రక్తం శుభ్రం చేసి, గుడ్డ కప్పి, తన భర్త గుండెపోటుతో చనిపోయాడని నమ్మించింది. సెప్టెంబర్ 22న వెయిన్ అంత్యక్రియలు జరిగాయి.

"సరిగ్గా రెండు వారాల తర్వాత, ఎదురుగా నడిచొస్తున్న వెయిన్‌ని చూసిన ఓ వ్యక్తి భయంతో గుండె ఆగి చచ్చిపోయాడు. ఆ తర్వాత ఆ గ్రామం భయానకం అయింది. రాత్రిళ్లు తలుపులు తట్టిన చప్పుడు వినిపించేది. తెరిచి చూస్తే ఎదురుగా




వె...యి....న్... కనిపించేవాడు దెయ్యంగా! కొందరి ఇళ్లల్లో దూరి మెడ కొరికి రక్తం తాగి, వాళ్లని చంపేవాడు.

"1653లో హెన్రీ మోరె అనే పరిశోధకుడు వెలువరించిన ఆన్టీడోట్ ఎగైనెస్ట్ ఎథీజమ్ అనే పుస్తకంలో ఈ సంఘటన రికార్డు చేయబడి ఉంది!" చెప్పడం ఆగి, బెనర్జీవైపు చూశాడు ఆదినారాయణ.

"మొత్తానికి వాంపయిర్ల పుట్టుపూర్వోత్తరాలు ఆమూలాగ్రం బట్టీపట్టేశావన్నమాట!" అన్నాడు బెనర్జీ.

"అంతేకాదు, 1730 - 35 సంవత్సరాల మధ్యకాలంలో వాంపయిర్స్ యూరోని భయభ్రాంతం చేశాయి. ఈ కాలాన్ని చరిత్రలో 'వాంపయిర్స్ ఎపిడమిక్' అన్నారు! 1816లో లార్డ్ బైరన్ 'ది వాంపయిర్' నవల కొంతభాగం రాసి ఆపేస్తే, అతని శిష్యుడు పోలిడోరి ఆ నవలను పూర్తి చేశాడు. 1819లో ఆ నవల సంచలనం సృష్టించింది. సరిగ్గా రెండు సంవత్సరాల తర్వాత పోలిడోరి ఆత్మహత్య చేసుకున్నాడు!" కొనసాగించాడు ఆదినారాయణ.

"చాల్చాలు ... ఇలాంటివన్నీ డిటెక్టివ్ నవలలు రాసే రైటర్లకో, వాటిని తెగపిచ్చిగా చదివే నీలాంటివాళ్లకో చెప్పు! రక్తపిశాచి ఏమిటి, మెడ కొరకడమేమిటి? నాన్సెన్స్ కాకపోతే!" బెనర్జీ తేలిగ్గా తీసిపారేశాడు.

"ఏదైనా అనుభవంలోకి వస్తే తప్ప తెలియదు!" అన్నాడు ఆదినారాయణ. అప్పటికే రెండో రౌండ్ పూర్తయింది. చీకటి పడింది. ఎదురుగా పదమూడవ నంబరు ఇల్లు జడలు విరబోసుకున్న దెయ్యంలా కనిపిస్తోంది.

"అయితే, బెట్! నేనా పదమూడవ నంబరు ఇంటికి ఇప్పుడే వెళ్తాను!" మూడవ రౌండ్ పూర్తిచేసి అన్నాడు బెనర్జీ.

"వద్దొద్దు! ఆ ఇంట్లో దిగిన వ్యక్తి ఎవరో పొద్దున్నే వెళ్లి, ఏ రాత్రో వస్తాడట. బహుశా అతడే వాంపయిర్ అయి ఉండొచ్చు!" అన్నాడు భయంగా ఆదినారాయణ. ఎందుకంటే పదమూడవ నంబరు ఇంట్లో దిగేవాళ్లు ఖచ్చితంగా వాంపయిర్లే అయి ఉంటారు.

"నాన్‌సెన్స్! చూస్తూ ఉండు, ఆ ఇంటికి వెళ్లి ఆ ఇంట్లో ఉన్న వ్యక్తిని ఇంటర్వ్యూ చేసి రేపొద్దున కలుస్తా! అన్నట్టు, నాతోపాటు, ఆ ఇంట్లో ఉన్న వ్యక్తికి కూడా కంపెనీ ఇవ్వడానికి ఈ మిగిలిన విస్కీ బాటిల్ తీసుకెళ్తున్నా. బై!" అంటూ విస్కీ బాటిల్‌తో సహా వెళ్లిపోయాడు బెనర్జీ.

కిందకు వెళ్లి పదమూడవ నంబరు ఇంటి చెక్క గేటు తీసుకుని బెనర్జీ లోపలికి వెళ్లడం కనిపిస్తూనే ఉంది ఆదినారాయణకు. ఆదినారాయణ ఒంట్లో సన్నని వణుకు!

ఆ రాత్రి ఆ పదమూడవ నంబరు ఇంటివైపు చూడటానికే భయమేసింది. అలాగే లోపలికి వెళ్లి భయంతో ముసుగుతన్నాడు. తెల్లవారి మెలకువ వచ్చి చూస్తే బెనర్జీ తను పిలిచినా పలక్కుండా తనింటి వైపు వెళ్తున్నాడు.

మరో గంట తర్వాత ... బెనర్జీ చనిపోయాడన్న పిడుగులాంటి వార్త! తెల్లవారుజామున ఇంటికొచ్చిన కొడుకు నిద్రలోనే చనిపోయాడని అతని తల్లిదండ్రులు ఏడుస్తున్నారు.

భయంతో వణికిపోతున్నాడు ఆదినారాయణ. ఖచ్చితంగా రాత్రి ఆ పదమూడవ నంబరు ఇంట్లో బెనర్జీని వాంపయిర్ చంపి ఉంటుంది. ఆ వాంపయిర్‌నే ఇంటర్వ్యూ చేస్తానని .... ప్చ్.... తల విదిల్చాడు ఆదినారాయణ. వాంపయిర్ మెడ కొరికిన ఆరుగంటలలోపు ఆ వ్యక్తి మరణిస్తాడు.


000

"ఏమిటి, ఫ్రెండ్?"

తల తిప్పి చూశాడు. ఎదురుగా జేమ్స్ కొరియా. నాలుగురోజుల క్రితం తను ఆఫీసుకు వెళ్లి వస్తూండగా పరిచయమయ్యాడు. తను బాచిలర్‌ని అని, తనకో రూమ్ కావాలని అడిగాడు. నైట్ డ్యూటీ అతనిది.

ఆదినారాయణ ఆలోచించాడు. తను డే టైమ్ అంతా ఆఫీసులో ఉంటాడు. అప్పుడు జేమ్స్ కొరియా ఇంట్లో ఉంటాడు. తను ఇంటికి వచ్చేసరికి జేమ్స్ నైట్ షిఫ్ట్‌కు వెళ్తాడు. తనగ్గానీ, బెనర్జీకి గానీ ఏ ఇబ్బందీ ఉండదు. రెంట్ కూడా షేర్ చేసుకోవచ్చని "సరే!" అన్నాడు. ఈ విషయం బెనర్జీకి కూడా చెప్పలేదు.

"మా ఫ్రెండ్ చనిపోయాడు ... సడెన్ డెత్!



## శ్రీదేవి భర్తకావాలనుకున్న రజనీకాంత్!

అవునండీ! నిజం! దాదపు ఇరవయ్యేళ్ల క్రితం సంగతన్నమాట. తమిళనాడు సూపర్‌స్టార్ రజనీకాంత్‌కు అప్పట్లో పెద్దగా కీర్తిప్రతిష్ఠలు లేవు. శ్రీదేవి కూడా మెల్లిమెల్లిగా పైకొస్తోంది. బాలీవుడ్‌లోకి అప్పటికింకా ప్రవేశించలేదు. ఆ కాలంలోనే రజనీకాంత్ శ్రీదేవిని చూసి చాలా ఇష్టపడి పెళ్లాడదామనుకుని, శ్రీదేవి తల్లిగారి దగ్గరికి వెళ్లి ఆ మాటే అడిగేశాట్ట! మరెందుకనో ఆమె ఒప్పుకోలేదట. కారణాలేమైనా గానీ, రజనిది తీరనికోరికగా మిగిలిపోయింది. వాళ్లిద్దరికీ కనక పెళ్లయి వుంటే, రజని సూపర్‌స్టార్ అయ్యుండేవారు కాదేమో! అలాగే శ్రీ కూడా బాలీవుడ్‌లో నంబర్ వన్ స్టార్ అయ్యుండేది కాదేమో మరి! అప్పట్లో శ్రీ తల్లిచాటు పిల్ల. మరిప్పుడో? ఓ పిల్లకు తల్లి!

ఎస్.

దానిక్కారణం ఎదురింట్లో ఉన్న ఆ వాంపయిరే!" అన్నాడు కళ్లొత్తుకుంటూ.

"వాంపయిర్స్‌ని నువ్వు నమ్ముతున్నావా?" అడిగాడు జేమ్స్ కొరియ.

"నమ్మడమే కాదు, ప్రతీకారం తీర్చుకోవాలనుకుంటున్నాను!" ఆదినారాయణ అన్నాడు కోపంతో ఊగిపోతూ. బెనర్జీ మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నాడతను.

"ఎందుకు?"

"నా స్నేహితుడ్ని చంపిన ఆ వాంపయిర్‌ని వదిలిపెట్టను! ఈ రోజు ఆ వాంపయిర్‌ని నేను రక్తం పీల్చి చంపుతా!" ఆదినారాయణ అప్పటికే మూడు రౌండ్లు పూర్తి చేశాడు. ఆవేశంలో ఉన్నాడు.

"నువ్వు ఆవేశంలో ఉన్నావు, ఫ్రెండ్! నాకు నైట్ షిఫ్ట్‌కు టైమైంది. నేనొస్తాను!" అంటూ జేమ్స్ కొరియా వెళ్లిపోయాడు.

ఆదినారాయణ తన పదమూడవ నంబరు ఇంటికి వెళ్లాలని డిసైడ్ అయ్యాడు. ధైర్యంకోసం రెండు 'ఆఫ్'లు లాగించాడు కంటిన్యూస్‌గా.

000

రాత్రి పదిన్నర అవుతుండగా చెక్క గేటు తీసుకుని ఇంటి నంబరు పదమూడులోకి అడుగుపెట్టాడు ఆదినారాయణ. అతని చేతిలో పదునైన చాకు ఉంది. అతని గుండెలో కసి ఉంది. మనసులో ఉన్న భయాన్ని పారద్రోలేందుకు అతని గొంతునిండా విస్కీ ఉంది.

పిచ్చి మొక్కలు ... తుప్పలు ... టార్చిలైట్ ఆన్‌చేసి తలుపు బద్దలకొట్టబోయాడు. తలుపు తీసే ఉంది.

అంతా చీకటిగా ఉంది.

టార్చిలైట్ ఫోకస్ చేశాడు. నేలంతా దుమ్మూ ధూళీ ... పాడుబడిన సోఫాలు ... చెక్క కుర్చీలు ... ఆగిపోయిన గడియారం ... నేలమీద ఫోటోలు కిందపడి ముక్కలయ్యాయి.

సాలెగూళ్లూ ...

ఒక్కసారిగా తలుపులు పెద్ద శబ్దంతో మూసుకున్న శబ్దం. గొంతులోని విస్కీ కడుపులోకి జారి, గుండెలోని కసి భయంగా మారింది. చేతిలోని పదునైన చాకు నేలమీద జారిపడి పెద్ద శబ్దమైంది.

టార్చిలైట్ పట్టుకున్న చేయి వణికింది. టార్చిలైట్ ఫోకస్‌లో ఎదురుగా రౌండ్‌గా ఉన్న చెక్క టెబుల్, రెండు కుర్చీలు.

ఇద్దరు వ్యక్తులు కూర్చుని మందు కొడుతున్నారు. అదే విస్కీబాటిల్ ... నిన్న తన దగ్గర నుంచి బెనర్జీ తీసుకెళ్లిన విస్కీబాటిల్.

"ఎ...వ...రూ?" ఆదినారాయణ గొంతు వణికింది.

"నువ్వా, ఆదినారాయణా! రా!" అంటూ ఆ టేబులకు ఓ పక్క కూర్చున్న వ్యక్తి కంఠం వినిపించింది.

ఆ గొంతు ఎక్కడో విన్నాడు.

ఆ గొంతు ... బె...న...ర్జీ...ది!

అప్పుడే బెనర్జీ తల తిప్పాడు. తెల్లగా పాలిపోయిన మొహంతో నవ్వుతూ బెనర్జీ.

"నేనే, ఆదినారాయణా! నీ మాటలు పెడచెవిన పెట్టి ఇక్కడి వచ్చి చచ్చాను! నేనిప్పుడు వాం...ప..యి...ర్...ను!"

ఆదినారాయణ గుండె ఒక్క క్షణం కొట్టుకోవడం ఆగింది.

"నన్ను మెడకొరికి చంపిన వాంపయిర్ ఎవరో తెలుసా ...?" అంటూ బెనర్జీ తన ఎదురుగా ఉన్న వ్యక్తి వైపు చూశాడు. ఆ వ్యక్తి ఆదినారాయణవైపు తల తిప్పాడు.

ఆ వ్యక్తి జేమ్స్ కొరియ!

"కమాన్ ఫ్రెండ్! ఈ వాంపయిర్స్ ప్రపంచంలోకి నిన్నాహ్వానిస్తున్నాను. వెల్‌కమ్ టు హౌస్ నంబర్ థర్టీన్!" అంటూ ఆదినారాయణను వాటేసుకుని మెడకొరికి అన్నాడు జేమ్స్ కొరియ.

ఆ పదమూడవ నంబరింట్లో మరో వాంపయిర్ చేరిపోయింది.

000

అసలీ ఇల్లే ఓ నాటకం. అందులో హత్యలు బూటకం...

### దెయ్యం చెప్పిన కథ!

హైటెక్ కంప్యూటర్ ముందు కూర్చుని ఆదినారాయణ ముఖాన్ని డిజైన్ చేస్తున్నాడు 13వ నంబర్ ఇంటి ఓనర్. కరెక్ట్ డిజైన్ రాగానే దాన్ని మాస్క్‌గా తయారు చేసే నిపుణులు రెడీగా వున్నారు. ఆదినారాయణ ముఖం ప్రింటవుట్ తీశాడు 13 నంబర్ ఇంటి ఓనర్. నిముషాల్లో అతడి ముఖాన్నే పోలిన మాస్క్ రెడీ అయింది. తన అనుచరుల్లో ఒకడి ముఖానికి దాన్ని తగిలించాడు. వాడు అచ్చు ఆదినారాయణలానే వున్నాడు. గదిలో లైటింగ్‌ని ఎడ్జెస్ట్‌చేసి సైడ్ యాంగిల్‌లో ఆదినారాయణ ముఖం మాస్క్ వేసుకున్నవాడిని కూర్చో పెట్టాడు. మరోసారి ఎవడైనా 13వ నంబర్ గదిలోకి ధైర్యంగా వస్తే చచ్చిన ఆదినారాయణ ఎలా బతికాడా అని షాక్ అవుతాడు. ఆ షాక్‌లో వాడిని గాయపరిచి వాడి వొంట్లో రక్తం అంతా లాగేసి తన బ్లడ్‌బ్యాంక్‌లో అమ్ముకుంటాడు ఆ ఓనరు. దెయ్యాల పేరిట జనాన్ని జడిపించి బతికుండగానే రక్తాన్ని పీల్చుకుని అమ్ముకునే అసలైన హైటెక్ వాంపయర్ ఆ ఇంటి ఓనరే! దెయ్యాలు మనిషిని తమ రక్తదాహంతో చంపుతాయేమో? మనిషి మాత్రం సాటిమనిషిని డబ్బుకోసం రక్తం పీల్చి చంపుతాడు. భయం అనే ముసుగులో ఇప్పటివరకూ ఆ ఇంటి ఓనరు సంపాదించిన ఆస్తి రెండుకోట్లు, తీసిన ప్రాణాలు అరవై! ఈ మిస్టరీని ఎవడైనా ఛేదించేవాడు వస్తే బాగుండు!

అంతవరకూ మా దెయ్యాలకు బాడ్‌నేమ్ తప్పేలా లేదు. మేం చచ్చే దెయ్యాలయ్యాం. ఈ మనుషులు? ఛీఛీ.... మా పేరుమీద మోసాలు చేస్తూ మా పరువు తీస్తున్నారు. ఈ కథ చదివి నిజంగా భయపడాల్సింది ఎవరికో చెప్పండి? నిశ్చయంగా మనుషులకే భయపడాలి! మా దెయ్యాల రాజ్యంలోకూడా మనుషులంటేనే మాకు భయం! ■